రిజిస్టరు. నెం.
H. NL. 18
సంపుటి: 56
సంచిక: 22

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు
సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి

31-5-85
శుక్రవారం
12 పేజీలు
75 పైసలు.

# ఈనాడు ఆనాటి రామోజీకాదు!

తెలుగుదేశంపార్టీ నల్లకివి అనిపుట్టిన నాటినుంచి మోస్తూ ఆపార్టీకి విపరీత ప్రచారం చేసిపెట్టిన ఈనాడు పత్రికాధి



పతి శ్రీ సి. హెచ్. రామోజీరావు మరొక ప్రాంతీయపార్టీని ప్రారంభించడానికి తీవ్రప్రయత్నాలు చేస్తున్నారు. ఇందుకోసం ఇటు తెలుగుదేశం పార్టీ

కోసడం ఎందుకని రామారావు భావించారని వారు చెప్తారు.

అప్పటినుంచి ఇరువురి మధ్య సంబంధాలు క్రమంగా దెబ్బతింటున్నాయని తెలిసింది. తెలుగుదేశం పార్టీలో ఇక లాభంలేదని ఆ పార్టీకి ప్రత్యామ్నాయంగా మరొక ప్రాంతీయపార్టీని స్థాపించేందుకు ప్రయత్నాలు చేయాలనే నిర్ణయానికి ఆయన వచ్చినట్లు తెలుస్తున్నది. ఈ ప్రయత్నాలలో భాగంగా కాంగ్రెస్ (ఐ) లోని పలువురు ప్రముఖులతో చర్చలు జరుపుతున్నారు. ఆ విధంగా చర్చలలో పాల్గొన్నవారిలో మాజీ ముఖ్యమంత్రి శ్రీ విజయభాస్కర రెడ్డి పేరు ప్రముఖంగా వినబడుతున్నది. కౌన్సిల్‌ను తమతో సంప్రదించకుండా కేంద్రం ఏకపక్షంగా రద్దుచేయడంవల్ల పలువురు ప్రశ్నించి కౌన్సిల్ కాంగ్రెస్

రావు సంప్రదించగా తాను కాంగ్రెస్‌ను వదలిపెట్టే ప్రసక్తిలేదని ఆయన స్పష్టం చేసినట్లు తెలిసింది.

కొత్తపార్టీకోసం చాలా రోజులుగా ప్రయత్నాలు కొనసాగుతున్నప్పటికి ఇటీవల ఆ ప్రయత్నాలు మరింత ముమ్మరమయ్యాయి. ఏది ఏమైనప్పటికి కొత్త

పార్టీకి ఇప్పట్లో రూపురేఖలు వచ్చేఅవకాశం వున్నట్లులేదు. కొత్తపార్టీ ఆవిర్భావం సాధ్యంకాకపోతే తెలుగుదేశంను దెబ్బతీయడానికి రామోజీరావు పరోక్షంగా కాంగ్రెస్ (ఐ) ని బలపర్చవచ్చునని రాజకీయవర్గాలలో అంటున్నారు. ఈ ప్రయత్నాన్ని ప్రధాని రాజీవ్‌ను ఆశాగాని

కెత్తడంద్వారా ఆయన ఇదివరకే ప్రారం

మా హైదరాబాదు విలేఖరి

భించారని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

## ఎన్టీఆర్ కువ్యతిరేకం?

లోని అసమ్మతివర్గాన్ని, అటు కాంగ్రెస్ (ఐ) లోని అసమ్మతివర్గాన్ని చేరదీసుదానికి ఆయన చర్చలుజరుపుతున్నారు.

ఆయనదానికి కానిదానికి తెలుగుదేశంపార్టీని వెనకేసుకొస్తూ కేంద్రప్రభుత్వాన్ని, కాంగ్రెస్ (ఐ) పార్టీని భ్రష్టపట్టించేందుకు విశేషకృషి తన పత్రిక ద్వారా ప్రయత్నించిన రామోజీరావు

(ఐ) నాయకులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. అదే సందర్భంలో పి సి సి (ఐ) అధ్యక్ష పదవిని జలగం వెంగళరావుకు అప్పగించినందుకు పార్టీలోని ఒక వర్గంకూడా కినుకతో ఉంది. కాంగ్రెస్ (ఐ) లోని ఈ అసంతృప్తులనే శ్రీ రామోజీరావు చర్చలకు ఆహ్వానిస్తున్నారు. తె. దే. లోని మాజీమంత్రులు

## కొత్తపార్టీ ఆలోచన?

తెలుగుదేశంపార్టీకి క్రమంగా బద్ధవ్యతిరేకి అవుతున్నారు. రామారావు భారతదేశంపార్టీని ప్రారంభిస్తానని చేసిన ప్రకటనను అడ్డంపెట్టుకొని ఆయనపై వ్యంగ్యచిత్రాలను, వార్తలను ఉమక్క ఈనాడు పత్రికలో అదేపనిగా ప్రచురింపజేస్తున్నారు. అయితే రామారావుపై రామోజీరావు ఆగ్రహించడానికి కారణం భారతదేశంపార్టీ స్థాపనకానే

చేగొండి హరిరామజోగయ్య, షకీర్ వంటివారు ఇందుకు సై అంటున్నప్పటికి కాంగ్రెస్ (ఐ) వారినుంచే పూర్తి సంసిద్ధత వ్యక్తంకాలేదని, వారు ఇటు ఇటు ఎటు తేల్చని వైఖరి అవలంబిస్తున్నారని తెలిసింది. శ్రీ విజయభాస్కరరెడ్డి ఇందుకు సుముఖత వ్యక్తం చేశారని, అయితే మిగతా నాయకులు ఏమిచేయాలి అనే సందిగ్ధావస్థలో ఉన్నారని ఆ టు

## కాంగ్రెస్ అనుకూలం?

కాదని తెలుస్తున్నది. గత మార్చి (1985)లో జరిగిన ఎన్నికలలో తె. దే. అభ్యర్థులుగా పోటీచేసేందుకు రామోజీరావు ఇచ్చిన అభ్యర్థుల జాబితాను రామారావు పూర్తిగా త్రోసిపుచ్చడమే ఇందుకు కారణమని, తెలుగుదేశంపార్టీ వర్గాలవారు అన్నారు. నాదెండ్ల భాస్కరరావు వెన్నుపోటుపొడిచిన అనుభవం దృష్ట్యా రామోజీరావు వర్గానికి టిక్కెట్లు ఇచ్చి మరోసారి కష్టాలు కొనితెచ్చు

న్నారు. తెలుగుదేశం పార్టీ విపలమైతే ఎట్టి పరిస్థితులలోకూడా అందుకు ప్రత్యామ్నాయ పార్టీగా కాంగ్రెస్ (ఐ) మాత్రమే రూపొందగలదని వీరు భావిస్తున్నట్లు తెలిసింది. కాంగ్రెస్ (ఐ) ని గతంలో విడిచిపెట్టిన పెద్దతెందరో చేసిన తప్పుకు చెంపలేసుకొని తిరిగి పార్టీలోకి వచ్చినసంగతిని వీరు ఉదహరిస్తున్నారని అంటున్నారు. కౌన్సిల్‌లో కాంగ్రెస్(ఐ) ప్రతిపక్షనాయకుడు శ్రీ కె. రోశయ్యను కూడా కొత్తపార్టీ విషయంలో రామోజీ

"ఆంధ్ర కమ్మదనం మరి చేరింది అరబ్ దేశంలో" ఆర్ ఆర్ బెంగుళూరు- షార్జా కమ్మదనం ఒక్కటే-అదే ఆర్ ఆర్ ప్రత్యేకత




అవునండీ. ఆంధ్రభోజనం కమ్మదనం షార్జా ప్రజలకోసం ఆర్ ఆర్ రెస్టారెంట్స్ ద్వారా అరబ్ దేశంలోని షార్జా చేరింది. ఆర్ ఆర్. ప్రత్యేకత కమ్మదనంలోని అనుభవం ఆహ్లాదం ఒకటేనని చూపించడం.

మరి బెంగుళూరు ప్రజలకు మొట్టమొదట ఆంధ్రకమ్మదనం అందించినది. ఆర్ ఆర్ యేగదా! ఇప్పుడు మరి ఎప్పుడు కూడా కర్ణాటకలో ఆంధ్ర కమ్మదనం అందించే ప్రత్యేకత ఆర్ ఆర్ కేదక్కింది.



ప్రఖ్యాత సినీతార రేఖచే RR SHARJAH ప్రారంభోత్సవం

Bangalore RR PLANTAIN LEAF Air-conditioned Bangalore

RR: Bangalore or Sharjah, the taste is the same. Very distinctive.

VIBRANT

# కాంగ్రెస్‌లో ఆనంవారి చేరిక అనివార్యమా?

కాంగ్రెసు సంస్కృతిని పుణికిపుచ్చుకున్న తెలుగుదేశంలో ముఠాలు లేవని మంత్రి శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి నమ్మబలకడాన్ని ఏవిధంగా అర్థంచేసుకోవాలో తెలియడంలేదు. అమాత్యవర్యుల మాటలకు అర్థాలే వేరులే అని సరిపెట్టుకోవాలేమో!

రెవిన్యూమంత్రి ఎన్నికలకసరత్తు పర్యటనలో మొన్న 22 తేది ఉదయం ఆయన సమక్షంలోనే జిల్లా దేశం ముఠాలు బాహాబాహీ, ముష్టాముష్టి విమర్శనాస్త్రాలు సంధించుకుని పీకినవద్దాయి.

జిల్లా అడ్‌హక్ కమిటీ అవతరించే తలగూడ గంట సమావేశం జరిగిందారోజు. పార్టీ ఎన్నికల నిర్వహణ అందులో చర్చనీయాంశం. అయితే ఆ విషయం మాత్రం అంగలో తొక్కి, జిల్లా నాయకులు ఒకరినొకరు తూలనాడుకుని ఛీత్కరించుకొని, సవాళ్ళు విసురుకొని, రచ్చకెక్కి రోతపట్టి చెల్లాచెదరైపోయారు.

నెల్లూరు అడ్‌హక్ కమిటీ అన్నాక-

## జిల్లా రాజకీయాలు

జిల్లాలోని పార్టీనాయకులందరినీ పిల్చారు. ఈ పిలుపుందగ్గరే పేచీవచ్చింది. అసెంబ్లీ ఎన్నికలలో టౌన్‌లో కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి పనిచేశాడని భావిస్తున్న ఒక మాజీకౌన్సిలర్‌ను పిలవకూడదని, రానివ్వవని, దేశం 'యువకిశోరం' భీష్మించుకున్నాడట. ఎమ్మెల్యే రాంనారాయణరెడ్డి అందుకు ఒప్పుకోలేదట. ఇద్దరి సంవాదం పట్టింపు పెరిగి నువ్వెంత అంటే నువ్వెంత అనుకునేవరకు పోయిందట.

ఆశ్రద్ధేకాలు తర్వాత ఉపన్యాసాలలో కూడా ప్రతిఫలించాయట. రమేష్‌రెడ్డి ప్రసంగం చాలా దూకుడుగా వుండిందంటారు. అన్నకు తాను చెప్పిందే వేదమని, తమకు ఇరవయ్యేళ్ళ సాహచర్యమని, ఇప్పుడొచ్చి 'కోన్ కిస్కాగాళ్ళు' అటువంటి దగ్గరకుకూడా పోలేరని, జిల్లాలో నాయకులు 'సక్రమంగా' లేకుంటే అన్నకు చెప్పి భరతం పట్టిస్తానని అన్నాడట. నెల్లూరు టౌన్‌లో తన అనుమతిలేకుండా దేశం నాయకులెవరూ కనీసం వార్డుల్లో కూడా అడుగుపెట్టడానికిలేదని శాసించాడట. దీనిపైకూడా సమావేశంలో అలజడి జరిగినట్లుంది.

అయితే సభ్యులు అడుగుతున్నప్పటికీ, కేకలేసుకున్నప్పటికీ మంత్రిగారు మాత్రం మౌనముద్ర వేసి, చిద్విలాసంగా చూస్తుండిపోయాడట. ఎద్దుపుండు కాకికి రుచి కదా! అక్కడ మంచి లేచి వచ్చీరాగానే ఆయన అప్పే మా పార్టీలో ముఠాలెక్కడివండీ అంటుంటే విని ఆశ్చర్యపోవడం విలేఖరుల వంతైంది.

—కొరవ 11 పేజీలో

# పినాకినీ తీరం

## రాజకీయ కబుర్లు

### వున్నాయి...కాని,...

చెప్పుకోడానికి కబుర్లేమో వున్నాయి. కాని సమయము, సందర్భముకాదు, ఇంకోవారం పదిరోజులకాలే ముచ్చటించుకుందాం.

లోతుకు, వైశాల్యానికి పసిఫిక్ మహాసముద్రం పెద్దదంటుంటారు. కాని పసిఫిక్ మహాసముద్రంకంటే కొందరు మనుషుల మనసులలోతు మరీ మరీ ఎక్కువేమోననిపిస్తుంది. అందులో రాజకీయవాదుల హృదయాలు మరీలోతు, ఇటువంటివారిని అర్థంచేసుకోవడం ఇటువంటివారితో మెలగడం అసాధ్యమేమరి! మనుషుల గంభీరతనుచూసి పొరపాటుపడితే గోవిందా గోవిందా, గోతిలో పడకతప్పదు! అత్యంత అనుభవజ్ఞులు, మానవతాప్రవీణులమనుకొనే రాజకీయవేత్తలుకూడా తమ అనుచరుల అంతరంగాలను అంచనా వేయలేని విధంగా మనుషుల బాహ్యవైఖరులు తయారయ్యాయి. ఈ ప్రమాదకరమైన ధోరణి రాజకీయాలను ఎక్కడకు తీసుకపోతాయోననిపిస్తున్నది.


పదవులపట్ల వితృష్ణ, రాజకీయాలపట్ల విరాగాలు వృత్తబూటకాలు. పచ్చి మోసాలు అనిపించకపోవడంలేదు. అవకాశంలభిస్తే, అనుకూల వాతావరణం ఏర్పడితే ఎండినమోడులుకూడా చిగురించేట్లున్నాయి. రాజకీయాలకు సంబంధించి, ప్రత్యేకంగా కాంగ్రెస్ రాజకీయాలకు సంబంధించి ఇటువంటి వాతావరణం ఏర్పడింది. ఏమైనా మనుషుల మనస్సుల్ని తెలిసికోవడం బ్రహ్మతరమైనా అవుతుందేమోకాని, మానవమాత్రుల తరమయ్యేట్లులేదు!

### "కావలి విశ్వోదయ పవిత్రురాలా"?

కావలి విశ్వోదయ రవీంద్రుని శాంతినికేతనం వంటిదని ఒకవైపు బ్రహ్మాండమైన పొగడ్తలు, మరోవైపు అన్ని అవలక్షణాలకు నిలయమని విమర్శ. ఎక్కడో మారుమూల లేవలేని కుంటి ఎయిడెడ్ స్కూలు వ్యవహారాలలో జరిగే లోపాలను గోరంతలు కొండంతలు చేసి గోల పెట్టే ఉపాధ్యాయ నాయకుల నోళ్ళకు కావలి విశ్వోదయ విషయం వచ్చేవరకు 'పవరాల్' ముద్రలు గట్టిగాపడిపోతాయి. దాసరి చిన్నాలు పెదమాళ్ళకెక్కిన అవి ఎవరికెన్ని స్వంత పనుల విషయాలుంటాయో ఏమో ఎవరికెరుక?

వింటున్న దానినిబట్టి కావలి విశ్వోదయ విమర్శలకు అతీతమైన పవిత్రురాలేమీ కాదు. కుంభకోణాలని పిలవడం అనాదాత్యమనిపిస్తే పరిపాలనాలోపాలన్నాయనవచ్చు, చేయకూడని పనులు చేస్తున్నారనవచ్చు; ఆశ్రిత పక్షపాతమున్నదనవచ్చు; ఇంకా పలువిధాలుగాన ఆలోచించవచ్చు, సంకీర్తించవచ్చు. ఒక్కమాటలో చెప్పాలంటే పేరుకు తగిన వాతావరణం అక్కడ లేదేమోననిపిస్తుంది!

—కొరవ 10వ పేజీలో



విజయవాడలో మార్క్సిస్టు నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య మృతదేహంమీద పుష్పగుచ్ఛాన్ని వుంచుతున్న ఎం. జనార్దనరెడ్డి


Estd 1976 Phone : 473421 PP

హాస్టల్ జ్యోత్స్న

175 Lloyds Road Gopalapuram

MADRAS

( ఇది మద్రాసు నగరంలో-నెల్లూరువారి హాస్టల్ )

LKG నుండి IX Std. వరకు

సీట్లు కావలసినవారు వెంటనే సంప్రదించండి.

పి. వి. సుబ్బారెడ్డి

కరెస్పాండెంట్

యాత్రాభిలాషులకు చక్కని అవకాశం!

శ్రీ వెంకటేశ్వరాయాత్రా స్పెషల్ సర్వీసు

21/86 బాలాజినగర్ నెల్లూరు-2

సంపూర్ణ ఉత్తరదేశ మరియు దక్షిణదేశ యాత్రలు

తేది 12-6-85 బుధవారం నెల్లూరు నుండి

మా స్పెషల్ టిక్కెట్టు, పుష్ బాక్ సీట్లుగల సూపర్ డీలక్సు బస్సులు బయలుదేరును. ఉదయం టిఫిన్, కాఫీ, 2 పూటల బ్రాహ్మణ భోజనం వసతులతో ఏర్పాటు చేశియున్నాము. వివరములకు సంప్రదించండి

కొద్దిసీట్లు మాత్రమే కలవు. వివరములకు :

ఎం.వి. బాలసుబ్రహ్మణ్యం
C/o. శ్రీ పాండురంగ
అన్నదాన సమాజం
స్టోన్‌హౌస్‌పేట నెల్లూరు-2
ఫోన్ : 3367

ప్రొ॥ నామా వెంకటసుబ్బయ్య
శ్రీ బాలాజీ బుక్ లింక్స్ రూం 4
శ్రీ కన్యకాపరమేశ్వరి వీధి
స్టోన్‌హౌస్‌పేట నెల్లూరు-2
ఫోన్ : 3006

భోక్తల అభిరుచులతో ఏకమై మమేకమై
ప్రత్యేక శ్రద్ధతో తయారు చేస్తున్న వంటకాలు!
మరలా రావాలనిపించే. . మరపురాని రుచులందించే
తాజా మాంసాహార శాఖాహార ఫలహారాలు!
మీ ఆగమనం కోసం మీ అభిమానంకోసం

నీలిమ రెస్టారెంట్ A/C

ఎదురు చూస్తోంది అనవరతం సంతృప్తి పరచడమే మనోరథం!

మండుటెండల బారి నుంచి
మంచుకొండల దారి చేర్చి
గుండె చల్లన చేయు డ్రింకులు
కలవు తియ్యని ఐస్‌క్రీములు

ఫోన్: 6217

## తాసిల్దార్లు లేరు, మండలాధికార్లు వుండీ లేనట్లే

# త్రిశంకుస్వర్గంలో గ్రామ పరిపాలన

జిల్లాలో 25 నేటి నుంచి అధికారికంగా 46 మండలాలతో నూతన పరిపాలనా వ్యవస్థ ఆవిర్భవించింది. లాంఛనప్రాయంగా పెంకాయకొట్టి, బోర్డు తగిలించి మండలం కార్యాలయాలు తెరిచారు: ప్రజల సౌకర్యంకంటే తన వంతం నెరవేర్చుకోవడమే ఎన్.టి.ఆర్.కు ముఖ్యం గనుక, ఈ వ్యవస్థ ప్రారంభాన్ని మొదలుపెట్టారు. గుంభనంగా గుట్టుచప్పుడు కాకుండా జరిపివేయడంతో ఏ మండలానికీ న్యాయం జరగా. ఇక తగా అపరోధాలు ఏర్పడలేదు

అయితే నేటికి మండలాలు ఏర్పడి వచ్చినట్టికి, వాస్తవంలో ఇప్పుడు అటు తాలూకాలూ లేవు. ఇటు మండలాలూ పనిచేయడం లేదు. త్రిశంకు స్వర్గంలో వుంది పరిపాలన. జిల్లాలో మొత్తం మండలాల సంఖ్య 46, వీటిలో 14 తాలూకా కార్యాలయాలలోనే జరుగుతున్నాయి. మిగిలినవన్నీ బాడుగ కొంపల్లో అరువు కాపురాలు ప్రారంభించాయి.

తాలూకా కార్యాలయాలలో పనిచేసిన తన్న, మిగిలినవాటికి ఇంకా పూర్తిగా సిబ్బంది నియామకం కూడా జరగలేదు. ప్రభుత్వం తొలిఆదేశం ప్రకారం ప్రతి మండలానికీ ఒక అధికారి, సర్వేయరు, ఇద్దరు గుమాస్తాలు, టైపిస్టు, అటెండర్లు ఇద్దరు. ఒకవాచ్‌మెన్ నియమించవలసి సాధ్యమైనంతవరకు ఈ నియామకాలు జరిగాయట కూడా. ఇందుకోసం ఎక్కడెక్కడినుంచో, ఎన్నెన్నికాళ్ళ మంచో అధికార్లను సిబ్బందిని గందరగోళంగా తరలించారు.

హెడ్ క్లర్క్ నియామకం కూడా జరగాలి. అక్కడ పేచీ వచ్చింది. జిల్లాలో ఇప్పుడు ఈ కేటగిరీకి చెందిన ఉద్యోగులు ఎంతోమంది లేరట. ప్రమోషన్లిచ్చి మరీ నియమించాలి. అందుకు అర్హులైన వారి జాబితాను తయారు చేయడంలో కలెక్టరేట్ అధికారులు తలమునకలుగా వున్నారు.

### జిల్లాలో 46 మండలాలు

కొత్తగా మండలాధికారులైనవారికి తమ విధులేవో తెలియదు, తాసిల్దార్ల విధులు నిర్వర్తించే అర్హత వీరికి లేదు. కులం సర్టిఫికేట్ కావాలన్నా దొరకదిప్పుడు. తాసిల్దార్లులేరు మండలాధికారులు పనికిరారు. అంతా గందరగోళం, అయోమయంగా వుంది పరిస్థితి

ఇదిట్లావుంటే మండలాలకు గ్రామాల వర్గీకరణ విషయంలో గతంలో జరిగిన అన్యాయాలను యధాతథంగా నిర్ధారించారు. మండలాలతో ప్రభుత్వాన్ని ప్రజల గుమ్మంముందుకు తీసుకుపోవాలని ఎన్.టి.ఆర్. కలలుగంటుంటే, అధికారుల ప్రభుత్వానికి ప్రజలకుమధ్య అగాథం ఏర్పడేవిధంగా గ్రామాలను విభజించారని గతంలో గగ్గోలు జరిగింది. అయితే రాజకీయ వత్తిడులో, మరేకారణమో తెలియదుగాని, తుదిజాబితాలో ఏవో అల్పస్వల్పమైన మార్పులు తప్పితే వాటిని యధాతథంగా కొనసాగించారు. ముత్తుకూరు మండలంలో మోమిడి గ్రామం చేర్చడం మూర్ఖత్వమని ఎందరు చెప్పినా అధికారులు తలకెక్కలేదు.

కొన్ని మార్పులు జరగకపోలేదు. వాటిలో ప్రధానమైనది - మండలకేంద్రముగా అరిమేనిపాడును రద్దుచేసి, ఓజిలి నిర్ణయించడం; సేవినంతనలకు మంచి వసే; కొన్ని గ్రామాల విషయంలోకూడా మార్పులు చేర్పులు జరిగాయి.

ఉదయగిరి నుంచి చిన్నమాచనూరు, నాగరాజుపాడులను మర్రిపాడుతో కలిపి మర్రిపాడు మండలం నుంచి చాదేవల్లి, అప్పసముద్రం గ్రామాలను తెచ్చి కలిపారు. వరికుంటపాడు నుంచి యెర్రబొట్లపల్లిని కొండాపురానికి తరలించారు.

దుత్తలూరునుంచి, పల్లిగొండ గ్రామం వింజమూరుకు; అక్కడి బొటికర్లపాడు గండ్లవీడు గ్రామాలు ఆత్మకూరుకు; కలిగిరినుంచి తూర్పు జంగాలపల్లె, శెట్టిపాలెం గ్రామాలు కొండాపురం మండలానికి; దుండిగం ఇత్తంపాడు గ్రామాలు దగదర్తి మండలానికి, వేలుపలగుంట గ్రామం అనుమసముద్రంపేట మండలానికి మార్చారు.

కావలికి, జలదంకినుంచి చీమలపాలెం, కొత్తపల్లి గ్రామాలు తెచ్చి కలిపారు. జలదంకికి చెందిన తాళ్ళూరు బోగోలుమండలానికి బదలీ అయిపోయింది. బోగోలుకు దగదర్తినుంచి జక్కేపల్లిగూడూరు గ్రామంకూడా వచ్చి కలిసింది, దగదర్తిలోని వెలిచర్ల గ్రామాన్ని అల్లూరుకు మార్చారు. సంగంమండలంనుంచి వాసిలిగ్రామాన్ని ఆత్మకూరుకు తరలించి, అనుమసముద్రంపేటనుంచి సిరాయపాలెం గ్రామం తీసుకొనివచ్చారు.

ఇందుకూరుపేటలోని గుడిపల్లిపాడు నెల్లూరుతో చేరింది; వెంకటాచలానికి మనుబోలునుంచి పూడిపర్తి, ఈదగాలి, ఇడిమేపల్లి గ్రామాలు వచ్చి కలిశాయి; చేజర్ల మండలానికి కలువాయినుంచి కొలాయపాలెం, నాగులవెల్లటూరు కలిపారు.

గూడూరుకు ఓజిలి మండలంనుంచి వెందోటు, కొండ్రు, అయ్యవారిపాలెం గ్రామాలు తెచ్చి జతచేశారు; చిట్టమూరులోని సింగనల్లూరు దొరవారిసత్రానికి; గట్టుప్రోలు నాయుడుపేట మండలానికి తరలిపోయాయి. నాయుడుపేటకు పెళ్ళకూరునుంచి కాతుమంచివారి ఇండ్రిగ కూడా వచ్చి కలిసింది. పెళ్ళకూరులోని వెదురుపట్టు గ్రామం దొరవారిసత్రంలో కలిసిపోయింది.




సూళ్లూరుపేట మండలంలో వెంగంపాడు, నుద్దమతుగురుతాగేలు, మంగా నెల్లూరు, అచ్చుకట్ల, గోపాలరెడ్డిపాలెం గ్రామాలు కొత్తగాచేర్చారు. వీటిలో చివరిగ్రామంమత్రి తడనుంచి, మిగిలినవన్నీ దొరవారిసత్రం నుంచి వచ్చాయి. ఇవీ చేర్పులు, మార్పులు.

లండన్‌లో అమెరికాలో
ట్రైనింగ్‌పొంది, మద్రాసులో వున్న ప్రముఖ
దంత వైద్యునిపుణుడు
డా. వెంకటేష్ M.D.S.
ORTHO DONTIST
ఎత్తుపళ్ళను సరిచేయుటలో, శాశ్వత కృప్పులువేయుటకో ప్రముఖులైన వీరిని కలుసుకోదలచినవారు
ప్రతినెల రెండవ శనివారం
ఈ చిరునామాలో కలవచ్చును.
డా. హరిశ్చంద్రారెడ్డి B. D. S.
దంత వైద్యశాల
రామచంద్రారెడ్డి ఆసుపత్రి ప్రక్కన
నెల్లూరు. ఫోన్ : 060
దూరప్రయాసములకు లోనుకాకుండ నెల్లూరులోనే ఈ ఆధునిక వైద్య సదుపాయాన్ని పొందండి.
డాక్టరుగారు
ఈనెల 8తేది వస్తున్నారు

UPTRON UPTRON UPTRON UPTRON UPTRON UPTRON UPTRON

నేడే అప్‌ట్రాన్ కొనండి-ఆనందించండి

- అందరికి అందుబాటైన ధరలో లభించే ప్రత్యేక టీవీ
- నిపుణులతో అన్నివేళల సర్వీసింగు సదుపాయం
- నాణ్యతకు, ఆకర్షణకు, మీకునచ్చేందుకు పలురకాలు
- స్వచ్ఛమైన చిత్రం, స్పష్టమైన శబ్దం
- అన్నిటికీమించి ఒక సంవత్సరం గ్యారంటీ

నెల్లూరు, చిత్తూరు జిల్లాలకు అధీకృత పంపిణీదారులు :

వీడియోవిజన్ ఫోన్ : 5577

గడ్డంవారివీధి, ట్రంకురోడ్డు-నెల్లూరు.

UPTRON UPTRON UPTRON UPTRON UPTRON UPTRON UPTRON

# చిత్రసీమలో నెల్లూరీయులు కీలకస్థానాలాక్రమిస్తున్నారు

తెలుగు సినిమా పరిశ్రమలోని వివిధ రంగాలలో నెల్లూరీయులు ఇటీవల కాలంలో ఎంతో ఉన్నతస్థానాలు ఆక్రమిస్తున్నారు. పరిశ్రమలో కీలకమైన స్థానంలో ప్రేమ్నోపకుంటున్నారు.

ఒకనాటికి తెలుగు పరిశ్రమలో నెల్లూరీయులది ఎప్పుడూ ఒక ప్రత్యేక స్థానమే. ఇటీవలం అది మరింత ఇనుమడించింది.

నటులపరంగా నెల్లూరు ఖ్యాతిని చిరంజీవి తారాపథానికి తీసుకొనివెళుతున్నారు. నూతనతరం కథానాయకులలో ఈరోజు ప్రథమస్థానం చిరంజీవిదే. చేతినిండా చిత్రాలతో క్షణం తీరికలేకుండా వున్నాడాయన.

నిర్మాతలలో అగ్రశ్రేణిలో వున్నవారిలో అధికులు నెల్లూరీయులే. నిర్మాతల మండలికి అధ్యక్షుడైన ఎం. ఎస్. రెడ్డిని గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. శివిన తొలిచిత్రం తోనే అగ్రశ్రేణిలో చేరిపోయిన నిర్మాత శ్రీ తిరుపతిరెడ్డి. మహాసంగ్రామం విజయం ఆయన్ను మరీ పెంచింది. బాబాయ్-అబ్బాయ్ వంటి బడ్జెట్ చిత్రాలే నిర్మించినా పెమటర్తివాని శ్రీ ఎస్. సుధాకర రెడ్డి పరిశ్రమకంతటికీ పరిచితులైపోయారు.

ఇటీవలి కాలంలో కొత్త నిర్మాతలు పలువురు రంగంలోకి ప్రవేశిస్తున్నారు. శ్రీ సుబ్బయ్య, శ్రీ టి. శివప్రసాద్‌రెడ్డి తదితరులు కొత్తగా చిత్రనిర్మాణం ప్రారంభిస్తున్న నెల్లూరీయులు.

దర్శకత్వం రంగంలో ఈరోజు నెల్లూరీయులదే ప్రథమస్థానం. రాఘవేంద్రరావు, దాసరి నారాయణరావుల కంటే బిజీగా వున్నారు. ప్రస్తుతం శ్రీ ఎ. కోదండరామరెడ్డి. ఆయన కాల్షీట్లకోసం నిర్మాతలు క్యూలో నిలబడుతున్నారట. రెండుమూడు సంవత్సరాల వరకు ఖాళీలేదట ఆయనకు.

అక్కడ కూడ తలూకానాని పి. చంద్రశేఖరరెడ్డిగారు కూడా పేరున్న దర్శకులలో ప్రముఖుడే. నిలకడగా, నిదానంగా కొనసాగుతోంది ఆయనసినీ జీవితం.

ఎన్నాటినుంచో, ఎన్నేళ్ళనుంచో పరిశ్రమలో తనకంటూ ఒక ప్రత్యేకస్థానం నిల్పుకొంటున్న మరొక నెల్లూరు దర్శకుడు శ్రీ కె. యస్. ఆర్. దాస్;

అమంచర్ల శేషగిరిరావుగారు ఇప్పుడు తన్నతం గా బిజీగావున్నా, తెలుగు పరిశ్రమలో నెల్లూరు పేరు నిల బెట్టిన దర్శకుడాయన. తొలినాళ్ళలో దాసరినారాయణ రావుకుకూడా ఆశ్రయమిచ్చిన ప్రఖ్యాతుడు శ్రీ శేషగిరిరావు.

పంపిణీ రంగంలో విజయవాడ సంస్థలను మించిపోయారు నెల్లూరీయులు. సినిమా పరిశ్రమలో మాగుంట సోదరుల స్థానం. అవితర సాధ్యమైనది. పరిశ్రమలో వారితో సంబంధాలులేని ప్రముఖులు లేరు. నాయుడుపేట పర్సంచ్ శ్రీ చదలవాడ కృష్ణమూర్తి తన కార్యస్థానం తిరుపతిగా ఎంచుకున్నా పంపిణీరంగంలో చెప్పుకోదగిన నెల్లూరీయుడు.

అన్నిటికీమించి సినిమాథియేటర్ల విషయంలో నెల్లూరు ఖ్యాతిని దేశవ్యాప్తం చేసిన ప్రముఖుడు శ్రీ తిక్కవరపు సుబ్బరామరెడ్డి హైదరాబాదులో ఆయన నిర్మించిన మహేశ్వరి, పరమేశ్వరి థియేటర్లు ఈరోజుకి దేశంలో అధునాతనమైనవిగా పరిగణింపబడుతున్నాయి.

కేంద్ర సెన్సార్ బోర్డు సభ్యుడు కావడంద్వారాకూడా ఆయన పుట్టిన

—తరువాయి 11వ పేజీలో

# ఎంఎస్‌రెడ్డి చారిత్రకచిత్రం చరిత్రాత్మకం కాబోతూంది!

తెలుగు నిర్మాతలలో ఎం. ఎస్. రెడ్డిగారిది విభిన్నశైలి. ఆయనతీసే ప్రతి చిత్రము ఇతర తెలుగుచిత్రాలకంటె భిన్నంగా వుంటుంది. పౌరాణికమైనా, సాంఘికమైనా ఆయనశైలి ఎవరికీ రాలేదు. తెలుగు పౌరాణిక చిత్రాలలో ఎం.ఎస్. రెడ్డిగారి కృష్ణవిజయానికి ఇప్పటికీ ఒక ప్రత్యేక ప్రాధాన్యం వుంది.

ఇప్పుడాయన చారిత్రిక కథావస్తువుతో ఒకచిత్రం నిర్మిస్తున్నారు; అది తెలుగుసీమలో చరిత్రాత్మకంగా నిల్చిపోగలదని సినీపండితుల భావన.

ఈ వారంలోనే విడుదలకాబోతున్న 'పల్నాటి సింహం' ఎం. ఎస్. రెడ్డిగారి చిత్రాలన్నిటిలోకి విశిష్టమైంది. అంత ప్రత్యేకశ్రద్ధతో భారీఖర్చుతో, అగ్ర తారాగణంతో నిర్మించబడింది ఇది. తెలుగువారి పౌరుషానికి ప్రతిబింబమైన పల్నాటివీరుల కథను యథాతథంగా చిత్రీకరించారు ఇదు కృష్ణ, జయసుధ, రాధ వంటి అగ్రనటులు నటిస్తున్న ఈ చిత్రానికి నెల్లూరీయుడైన శ్రీ ఎ. కోదండరామరెడ్డి దర్శకుడు.

సాధారణంగా తన చిత్రాలకు తానే

## సినిమావార్తలు


పాటలు రాసుకోవడం ఎం. ఎస్. రెడ్డిగారికి అలవాటు. ఎందువల్లనో ఈసారి ఆయన ఆ బాధ్యతను వేటూరికి అప్పగించారు.

### నిర్మాతలైన నటులు


వర్ధమాన నటులు సుధాకర్, హరిప్రసాద్ నిర్మాతలుగా మారిపోయారు. వీరిద్దరుకలసి, చిరంజీవి హీరోగా వచ్చే జనవరిలో ఒకచిత్రం నిర్మిస్తారట.

——


# UB-MEC బ్యాటరీలు



ఉపయోగిస్తున్న అన్ని రంగాలలో ఉత్కృష్టంగా పనిచేస్తున్నాయి. మీకు ఉత్తమసేవకై, దీర్ఘకాలం మన్నికకు జర్మన్ సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి దృఢంగా నిర్మించబడినాయి. వ్యవసాయరంగంలో మీ అవసరాలకు, వ్యవసాయ యంత్రాలకు అనువైనవి. ప్రముఖ సంస్థలయిన టెల్కో, మహీంద్ర & మహీంద్ర, కిర్లోస్కర్, బి.ఇ.ఎం.ఎల్. హిందూస్తాన్ మోటార్స్ అటువంటివే మరికొన్ని యుబి మెక్ నాణ్యతను గుర్తించాయని జ్ఞప్తిలో ఉంచుకోండి.




**power with punch**

హోల్ సేలర్స్: భారత్ ఎంటర్ ప్రైజెస్
23 2450 గ్రాండ్ ట్రంక్ రోడ్డు, మద్రాస్ బస్ స్టాండ్ వద్ద
నెల్లూరు- 524 003 (ఆం.ప్ర.)

Venkchu/MEC/102/85



Phone: 4525

# Sanghamitra Vidyalayam

(Recognised by the Govt. of A. P.)
Sanghamitra Nagar (Bhakthavatsala Nagar)
NELLORE – 524 004

Admissions are open into Classes

**LKG to VIII**

Hostel Fecility & Rickshow Convenience Available

For further Particulars Contact;
G. LEELAVATHI B. Sc., M. A., B. L.,
Correspondent.

Note:- Interested Trained teachers are requsted to apply for some of the vacancies.


## In the Court of the Principal District Munsif, Adoni

E. P. No. 143/84 in O. S. No. 33/84

Kamavaram Narayanaswami and sons by its Partner Muralimohan ....Decree Holder
Kurni Thimmappa of Kosigi —Judgementdebtor

Whereas the above named Decree Holder has got the Judgement debtors immovable properties for sale to recover the decree amount from the J. Ds. The sale is posted to 10-6-85. Any bidders willing to participate in the court auction they may enquire and participate in the court auction.


—SCHEDULE—

The houses situated in Kurnool Registration District, Kosigi Sub registration district, Kosigi Village with the following details.

| | Old W. No | Old D. No | New W. No | New D, No |
|---|---|---|---|---|
| 1) | 3 | 9 | 3 | 10 |
| 2) | 3 | 10 | 3 | 11 |

1) D. Hr. Value 3000/- Amin's Value 5000/-
2) D. Hr. Value 3000/- Amin's Value 5000/-

P, Srinivasa Murthy
Advocate for Decree Holder



OUR MOTTO "EDUCATION FOR LIFE"

# వెబర్స్ మాంటిస్సోరి & ఇంగ్లీషు మీడియం స్కూలు

సుదర్శన మహల్, మూలాపేట, నెల్లూరు-524 003

అడ్మిషన్లు ప్రారంభ తేది 1-6-85

తరగతుల పునః ప్రారంభం తేది 17-6-85

మీ చిన్నారి పాపల ఉజ్వల భవిష్యత్తుకు పటిష్టమైన పునాది వేయండి.

చిన్నపిల్లల మనస్తత్వానికి అనుకూలమైన విధంగా

సన్నిహితము, స్ఫూర్తివంతమైన

మాంటిస్సోరి

విద్యావిధానంలో వారి మేధాశక్తి ద్విగుణీకృతం కావడానికి తోడ్పడండి.

1) షుమారు 3 సంవత్సరముల వయస్సుగల పిల్లలను మాంటిస్సోరి కోర్సునందు చేర్చుకొనబడును.
2) 8 వ తరగతి వరకు అన్ని తరగతులలో ప్రవేశములు కలవు.
3) ప్రతి సెక్షనులో సీట్లు 20 కి మాత్రమే పరిమితము.
4) అనుభవజ్ఞుల పర్యవేక్షణలో హాస్టలు వసతి కలదు.
5) నెల్లూరు పట్టణములోని పిల్లలకు మరియు వేగొండ వరకు వాహన సదుపాయము కలదు.
6) మంచి లైబ్రరి మరియు లాబొరేటరి ఏర్పాటు చేయబడినది.
7) కేవలము పాఠ్యాంశములేగాక, క్రీడలు, యోగాసనములు, సంగీత, నృత్యములు, పెయింటింగు, చేతివనులు మున్నగునవి తర్ఫీదు పొందినవారిచే శిక్షణ యివ్వబడును.
8) క్యాసెట్లద్వారా, ఇంగ్లీషు ఉచ్చారణలో ప్రత్యేక శిక్షణ యివ్వబడును.

T. V. RAO. B.E.,A.M.I.M.A
Chairman
WEBERS EDUCATIONAL TRUST

Concession in Fee available to the Children of Employees & Journalists

V. VENKATACHARY, Bsc.M.A.B.Ed., Principal
(Worked in Hyderabad Public School and other reputed Schools for about 20 years)





మంచి మిత్రుడు. కార్యదక్షుడు
ప్రజాసేవాభిలాషి

# శ్రీ కె. వి. రాఘవరెడ్డి

నెల్లూరు దర్గామిట్టలోని
శ్రీ రాజరాజేశ్వరి దేవాలయం
ధర్మకర్తల మండలి అధ్యక్షుడుగా
నియమితులైన సందర్భంలో
నా హార్దిక స్నేహసుమాంజలి

నీ నిర్వహణలో
ఈ దేవాలయం
నెల్లూరుకే గర్వకారణంగా
విలసిల్లుతుందని నా విశ్వాసం

బి. వెంకటనారాయణ
నెల్లూరు.


Edited, Printed & Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, Thipparajuvari Street, Nellore (A. P.)